


ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను

# వేగవంతం చేయాలి

- 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల స్వీకరణ
- ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియ
- రాజీవ్ యువవికాస పథకం దరఖాస్తుల పర్యవేక్షణ
- 25 శాతం రాయితీని సద్వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 8** ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగ వంతం చేయాలని, ఈనెల 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మంగళవారం,పట్టణ కేంద్రంలోని పురపాలిక కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించి సమీక్షించారు.ఈసందర్భంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల ప్లాట్ల క్రమ బద్ధీకరణ ఆన్లైన్ విధానాన్ని నిశితంగా పర్యవేక్షించి, సంబంధిత వివరాలను అడిగి తెలుసుకొని, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే రాజీవ్ యువ వికాసం పథకంలో ఇప్పటివరకు స్వీకరించిన ఆన్లైన్ దరఖాస్తుల విషయాలపై ఆరా తీశారు.జిల్లాలో లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) కింద వచ్చిన దరఖాస్తు దారుల భూముల పరిశీలనను వేగంగా చేపట్టాలని, అభ్యంతరాలు లేని వాటికి త్వరితగతిన ప్రొసీడింగ్స్ జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ రాయితీని వినియోగించుకునేలా దరఖాస్తు దారులకు చరవాణి ద్వారా మరోసారి అవగాహన కల్పించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈనెలాఖరు వరకు రాయితీ గడువును పెంచినందున దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్ కింద పూర్తిస్థాయి రుసుములు చెల్లించి,భూముల క్రమబద్ధీకరణ చేసు కోవాలని కోరారు. ఈమేరకు రుసుము చెల్లించిన వారికి ప్రభుత్వం 25 శాతం రాయితీని వర్తింపజేస్తోందని, ఈఅవకాశాన్ని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు.అనంతరం రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులకు ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు) ఉంటే ఆదాయ ధ్రువీకరణ పత్రం అవసరం లేదని కలెక్టర్ వెల్లడించారు.నిరుద్యోగ యువతకుస్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకాన్ని నూతనంగా ప్రారంభించిం దన్నారు.బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువవికాసం పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పుకొని ఆర్థికపరిస్థితిని మెరుగుపరుచుకోవాలని, యువతకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసేందుకు ప్రవేశపెట్టిన ఈపథకానికి దరఖాస్తు చేసు కోవడానికి ఈ నెల 14వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. ఆసక్తి గల వారు ఆన్ లైన్ లో హెచ్ టీ టీ పి ఎస్బీ//టీ జి ఓ బి ఏం ఏంఎస్.సీజీజి.గౌట్.ఇన్లో దరఖాస్తు చేసుకొని, అందుకు సంబంధించిన ధ్రువపత్రాలను మునిసిపల్, ఎంపిడిఓ కార్యాలయల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సహాయ కేంద్రంలోనూ అందజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈపరిశీలనలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఎస్సీడీఓ విక్రమ్, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, టీపీఎస్ ప్రశాంతి, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను

# ప్రభుత్వం ఆదుకోవాలి

## బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం

**మంగపేట,ఏప్రిల్ 08(నవభూమి):** పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి అని బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అన్నారు. మంగపేట మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం పలుచోట్ల కురిసిన వడగండ్ల వార్షంతో తమ ఆశలను ఆవిరి చేసిందని బాధిత రైతులు కంటతడి పెట్టుకున్నారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు దెబ్బతినడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు.మండల కేంద్రంలో నరసింహసాగర్ గ్రామంలో దెబ్బతిన్న వరిపంటలని జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ అరుకాలం కష్టపడి వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి ఎన్నో ఒడిదుడుకులను ఎదురొడ్డి పంటలను సాగు చేసి చేతికందిన పంట ఏమాత్రం ఊహించని రీతిలో అకాల వడగండ్ల వర్షం కారణంగా తమ ఆశలను ఆవిరి చేసిందన్నారు.మునుపెన్నడూ లేని విధంగా బారి వర్షంతో పాటు వడగండ్ల వన కురిసి రైతుని నిలువునా ముంచింది అన్నారు,పెట్టుబడులు కూడా దక్కకుంట పోయాయి అని రైతు కోలుకొని స్థితికి వెళ్లారని ఒక్కొక్క రైతు ఒక్క ఎకరాకు రూ,50 వేల నుండి 60 వేల రూపాయలు నష్ట పోయాడని నష్టపోయిన రైతు పంటలను పరిశీలించి వారికి ధైర్యం చెప్పారు.ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి పంట నష్టం వివరాలను సమగ్రంగా సేకరించి వారిని ఆదుకోవాలని పంట నష్టపోయిన రైతులకు ఒక్క ఎకరాకు 30 వేల రూపాయలు తక్షణ సాయం క్రింద ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జీనిగుల కృష్ణకర్ , గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కొత్త సురేందర్ , రాష్ట్ర అధికార ప్రతినిధి గూగులోత్ స్వరూప, జిల్లా ప్రధాన కార్యదర్శి భర్త పురం నరేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్, జిల్లా కౌన్సిల్ మెంబర్ చల్ల రామ్ కి, సీనియర్ నాయకులు రామీడి సురేష్ పటేల్ , బట్టా బాబురావు మండల ప్రధాన కార్యదర్శిలు, బొల్లికొండ సాంబయ్య, నిడదవోలు శ్రీనివాస్ కన్నాయిగూడెం ప్రధాన కార్యదర్శి జనగాం ఆనంద్, మండల ఉపాధ్యక్షులు కుమ్మరి సత్యం, ప్రచార కార్యదర్శి తిరుపతి, భూత్ అధ్యక్షులు, రోహిత్ కుమార్, ఎర్రావుల నర్సమ్మ, మధుసూదన్, పయ్యావుల రజిత, బత్తుల నరసింహులు, రామాంజనేయులు, సోషల్ మీడియా ఇంచార్జ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.





## పంట నష్టపోయిన రైతులకు

# పరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం



# రైతన్నలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుంది

## ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి





**మంగపేట, ఏప్రిల్ 08(నవభూమి):** రైతన్నలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుంది అని ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు మంగపేట మండలంలోని నరసింహసాగర్,మోట్ల గూడెం,మల్లూరు, గ్రామాలలో సోమవారం కురిసిన భీకర వర్ష%శీ% వల్ల నేలపాలు అయినా వరి పంట కొన్ని పదుల సంఖ్యల ఎకరాల్లాలో 80శాతం ధాన్యం నీటిపాలు అవ్వడం వల్ల నోటిదాకా వచ్చిన పంట వరితో పాటు అన్ని పంటల నష్టాన్ని,ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి మంగళవారం పరిశీలించారు. వారితో పాటు తాసిల్దార్ , ఎంపీడీవో భద్ర నాయక్,ఎఓ చేరాలు, ఎంపీ ఓ మమతా తో కలిసి , పంట నష్టాన్ని పరిశీలన చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అదేవిధంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ%శీ% నుండి నష్టపరిహారం వచ్చే విధంగా చొరవ చూపుతామని రైతన్నలకు హామీఇచ్చారు. రైతులు అధైర్యపడవద్దు ప్రభుత్వం రైతంగానికి పంట నష్ట పరిహారం తప్పకుండ అందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులుపై ఎమ్మెల్సీకి వినతిపత్రం



**కాటారం,ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారంలో 26 సంవత్సరాలుగా గెజిటెడ్ హెడ్ మాస్టర్ గా సేవలందిస్తున్న ఉమారాణి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి మంగళవారం రోజున ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సంధర్భంగా కాటారం మండల పిఆర్టియు శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యల పై,పెండింగ్ బిల్లులు,హెల్త్ కార్డుల గురించి,ఉపాధ్యాయులకు సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,స్పౌజ్ బధలీల ఆర్డర్ లను ఇప్పించాలని,ఆగిపోయిన మ్యూచువల్ ఆర్డర్ లను అమలు చేయాలని వినతి పత్రం సమర్పించారు.సమస్యల పై స్పందిస్తూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి ముఖ్యమంత్రి తో మాట్లాడి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ పరిష్కరించేలా కృషి చేస్తానని తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల శాఖ అధ్యక్షుడు ఏ.రవీందర్,ప్రధాన కార్యదర్శి అనపర్తి తిరుపతి,నడిపెల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోర్లగూడెం నుండి దీక్షకుంట ఎక్స్ రోడ్డు వరకు

# డబుల్ రోడ్డు మంజూరు చేయాలి

◆ తెలుగుదేశం పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి అందె భాస్కరాచారి



**మహాముత్తారం ఏప్రిల్ 8 నవభూమి:** మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామం నుండి దీక్షకుంట ఎక్స్ రోడ్డు వరకు నూతన డబుల్ రోడ్డు మంజూరు చేయాలని టిడిపి మంథని నియోజకవర్గ ఇన్చార్జి అందే భాస్కరాచారి ప్రభుత్వాన్ని కోరారు. వివిధ గ్రామాల మీదుగా భూపాలపల్లి వెళ్ళే రహదారి పై ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొవాల్సిందేనన్నారు. బస్సు, ద్విచక్ర వాహనాలు, కారు, ట్రాక్టర్ తదితర వాహనాలు ఈ రోడ్డు పై వెలితే కొంచేం అదుపు తప్పాయో అంతే సంగతులన్నారు. బోర్లగూడెం నుండి నర్సింగాపూర్ వరకు సుమారు కిలోమీటరు మేర శంకర్లపాడ్(సుద్దవాగు ప్రాజెక్టు) చెరువు శిఖం లో ఉందని వర్షాకాలంలో ఈ రోడ్డు పై మూడు ఫీట్ల మేర ఎత్తువరకు నీటితో మునిగిపోయి ఉంటుందన్నారు. అంతే కాకుండా రోడ్డు అంతా గుంతలమయమై అధ్వాన్నంగా తయారైందన్నారు. అందులో సింగిల్ రోడ్డు కావడం రెండువైపులా వరి పొలాలు ఉండటంతో భారీ వాహనాలు ఎదురైనప్పుడు కిందకు దిగలేని పరిస్థితి నెలకొంటుందన్నారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రంకు వెళ్లాలంటే ఈ ప్రాంత ప్రజలకు ఇదొక్కటే రహదారని ఈ రోడ్డు వెంట నిత్యం వందలాది వాహనాలు రవాణా సాగిస్తుంటాయన్నారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ ల పరిస్థితి వర్ణనాతీతంగా ఉందని నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేదని బోర్లగూడెం మాజీ ఎంపీటీసీ సభ్యులు అందె సంధ్యారాణి పేర్కొన్నారు. వర్షాకాలంలో ఈ రహదారి పై ప్రయాణిస్తూ వరుదల్లో కొట్టుకు పోయి పలువురు చనిపోయారని ఆమే తెలిపారు.అంతే కాకుండా ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాలకు గురై చేతులు,కాళ్ళు కోల్పోయి అనేకులు మంచానికే పరిమితమయ్యారన్నారు. గర్బిణీ స్త్రీలు ఈ దారి గుండా ప్రయాణించాలంటే నరకం చూడాల్సిందేనని 108 వాహనం కూడా సమయానికి రాలేని స్థితిలో ఈ రోడ్డు తయారైందని బోర్లగూడెం నుండి దీక్షకుంట (దూదేకులపల్లి) అడ్డ రోడ్డు వరకు రెండు వరుసల రహదారి నిర్మాణం వెంటనే చేపట్టాలని తెలుగుదేశం పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి అందె భాస్కరాచారి ప్రభూత్వాన్ని డిమాండ్ చేశారు.

## పంట నష్టపోయిన రైతులకు

# పరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం

◆ రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు:జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్





**మంగపేట, ఏప్రిల్ 08(నవభూమి):** అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటల వివరాలను సేకరిస్తున్నామని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం మంగపేట మండలం నర్సింహసాగర్ గ్రామంలో అకాల వడగళ్ల వాన కారణంగా దెబ్బతిన్న పంటలను అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నష్టపోయిన రైతులను నష్టపోయిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ నష్టపరిహారం అందే విషయంలో రైతులు ఎవరు ఆందోళన చెందావద్దని, దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించి వెంటనే తమకు అందజేయాలని సంబంధిత వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న పంటల వివరాలను అందచేయాలని ఆదేశించడం జరిగిందని, నష్టపోయిన రైతుల వివరాలను సేకరిస్తున్నామని వివరించారు.అనంతరం మల్లూరు లోని శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామీ దేవాలయంను కలెక్టర్ సందర్శించి, మే నెలలో జరుగనున్న బ్రహ్మోత్సవాలకు కావలసిన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు దేశభక్తి జాతి సమైక్యత పెంపొందించుకోవాలి

**స్టేషన్ ఘన్పూర్ నవభూమి, ఏప్రిల్ 08 :** విద్యార్థిని,విద్యార్థులు దేశభక్తి ,జాతి సమైక్యత పెంపొందించుకోవాలని ఏపీసి చైర్ పర్సన్ బేతి మంజుల, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి లింగమూర్తిలు అన్నారు. మండలంలోని తాటికొండ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్(ఈ బి ఎస్ బి) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించినప్రధానోపాధ్యాయులు లింగమూర్తి మాట్లాడుతూ,భిన్న సంస్కృతులు, భిన్న సంప్రదాయాలుకలిగిన భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం సాధించుటకు విద్యార్థిని విద్యార్థుల్లో దేశభక్తి ,జాతి సమైక్యతను పెంపొందించుటకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. ఏఏపీసి చైర్ పర్సన్ బేతి మంజుల మాట్లాడుతూ,ఈకార్యక్రమంవలన విద్యార్థుల్లో దేశ సాంస్కృతుల పట్ల అవగాహన కలుగుతుందని, క్రమశిక్షణ కలుగుతుందని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈకార్యక్రమంలో విద్యార్థినీ,విద్యార్థులు తెలంగాణ హర్యానా రాష్ట్రాలకు చెందిన సంస్కృతులకు చెందిన నృత్యాలు, నాటికలు, భాషాపదాలు, వంటకాలు ప్రదర్శించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సలావుద్దీన్, రంజిత్ కుమార్, రుద్ర, రవీందర్, రుద్రమదేవి, వీర బ్రహ్మం, శ్రీనివాస్, మురళి, అనసూయ, కృపమ్మ, గిరిరెడ్డి ప్రమోద్ రెడ్డి, జగదీష్, రవి, సువర్ణ, సిఆర్పి శ్రీలత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## తిమ్మంపేట పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం




**మంగపేట,ఏప్రిల్ 08(నవభూమి):**ఎంపిపిఎస్ తిమ్మంపేట పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి స్వయం పరిపాలన దినోత్సవం, వీడ్కోలు దినోత్సవంను మంగళవారం నిర్వహించారు. ,ప్రధానోపాధ్యాయులు గా ఎం.భావిష్యలేఖ ,మండల విద్యాధికారి గా కె. కీర్తన ,పిఈటి గా కె.భావిష్క మిగతా సబ్జక్ట్స్ విద్యార్థులు బోధించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పేనక సత్యనారాయణ, ఎం.నాగేశ్వరరావు ,జోష్ ,కె నాగేశ్వరరావు ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.నాగేశ్వర్ రావు ,ఎం.రాజు ,బి. సరిత,ఈ.మేఘన ,వి.చంటి ,రూప పాల్గొన్నారు.

## పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్‌కు దరఖాస్తు చేసే చివరి తేది మే 31

### ఎస్‌డీవో నరసింహస్వామి

**మహబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 8, నవభూమి:** 2024-25 విద్యా సంవత్సరానికి గాను మహబూబాబాద్ జిల్లాలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, ఈబీసీ వర్గాలకు చెందిన విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్‌కు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎం. నరసింహస్వామి సూచించారు. విద్యార్థులు మే 31, 2025 లోపు %షష్.వశ్రీఖఅస్త్రుఖఖవజూఖం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాల్సిందిగా ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, విద్యార్థి శ్రేయస్సుకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పొందాలని ఆయన సూచించారు.

## యూనివర్సిటీ మహిళా కళాశాల సుబేదారిలో పూర్వ విద్యార్థుల సమావేశ పోస్టర్ విడుదల

**హన్మకొండ ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** హన్మకొండ లోని సుబేదారి యూనివర్సిటీ మహిళా కళాశాలలో 17 ఏప్రిల్ 2025న పూర్వ విద్యార్థుల సమావేశాన్ని నిర్వహించడానికి సిద్ధంగా ఉంది. సన్నాహాల్లో భాగంగా కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం అధికారిక పూర్వ విద్యార్థుల పోస్టర్‌ను మంగళవారం విడుదల చేశారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాలను 2012 - 2013 విద్య సంవత్సరంలో ప్రారంభిచారు. ఇప్పటి వరకు 10 సంవత్సరాల కాలంలో 3000 మంది విద్యార్థినీలు పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకోవడం జరిగినది. సుమారుగా 400 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. మధుశ్రీ, అధ్యాపకులు డాక్టర్ కె. భాగ్యలక్ష్మి, డా. కె. కవిత, డా. ఎ. రవీందర్, అన్నపూర్ణ విద్యార్థులు సమ్రీన్ (పొలిటికల్ సైన్స్) సౌమిత (ఎంసిఏ) సాహితీ (ఎంసిఏ) పాల్గొన్నారు. రాబోయే సమావేశం పూర్వ విద్యార్థులను తిరిగి కలుసుకోవడం, వారి విజయాలను జరుపుకోవడం, వారి అల్మా మేటర్‌తో బంధాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.



# తిరుమలనాథస్వామి దేవస్థానం చైర్మన్‌గా నీల నరసింహులు ముదిరాజ్



**స్టేషన్ ఘన్పూర్,నవభూమి ఏప్రిల్ 08** డివిజన్ కేంద్రంలో ఉన్నటువంటి శ్రీతిరుమల నాథ స్వామి దేవస్థానం చైర్మన్గా మండల కేంద్రానికి చెందిన నీల నరసింహులు ముదిరాజును నియమించడం జరిగిందని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.. శ్రీతిరుమలనాథ స్వామి దేవాలయం నూతన కమిటీని ప్రకటించి నియామక పత్రాన్ని అందజేసారు .నూతన చైర్మన్గా నీల నరసింహులు ముదిరాజ్, వైస్ చైర్మన్గా తాటికొండ యాదగిరి( హెూటల్ ), డైరెక్టర్లుగా గట్టు ప్రశాంత్, పిట్టల లక్ష్మి నారాయణ, మునిగెల కుమారస్వామి, గోనెల ఎల్లయ్య, చెరిపెల్లి రాములు, గుంటి శేఖర్, గట్టు శ్రీవాణి వెంకటస్వామి,గౌరిశెట్టి శ్రీనివాస్లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన దేవస్థానం చైర్మన్గా నీల నరసింహులు మాట్లాడుతూ, శ్రీతిరుమలనాథస్వామి దేవాలయ అభివృద్ధికి పాలక వర్గం సహకారంతో అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అన్నారు.తనకిఅవకాశం కల్పించిన మాజీ ఉపముఖ్య మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు,దేవాలయ శాఖ మంత్రి కొండ సురేఖకు జిల్లా మండలనాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా నూతన కమిటీ హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని,ఎంపీ కావ్యనుమర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం నూతనకమిటీతో పాటు నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి ,రాపోలు మధుసూదన్ రెడ్డి, నీల వెంకటే శ్వర్లు, చింత ఎల్లయ్య, గోనెల రాజయ్య, నీల శ్రీధర్, తాటికొండ సున్నం యాదగిరి, స్వామి నాయక్, నీల రాజకుమార్, చింత జాకబ్,గాదె అశోక్, తాటికొండ వినయ్ కుమార్, గోనెల ఎల్లయ్య,గట్టు శరత్, గాండ్ల రాజు,నీల సోమన్న, నీల సాంబరాజు, సింగపురం ఎల్లయ్య, గోనెల అనిల్, మునిగల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

### భూ ఆక్రమణ ఆరోపణలను

# తీవ్రంగా ఖండన

- ఫారెస్ట్ భూములను కాపాడుతా.పట్టా భూముల రైతులకు న్యాయం చేస్తా
- నిజానిజాలు తెలుసుకోకుండా దుష్ప్రచారం చేయడం బాధాకరం
- నిరూపించలేకపోతే వాళ్ళు మాఇంట్లో గులాంగా పని చేయాలి
- దేవునూరు గుట్టలను ఎకో టూరిజం హాబ్గా అభివృద్ధి చేస్తా



**జనగామ వవభూమి ప్రతినిధి ఏప్రియల్ 8** జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ,స్టేషన్ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యలు తపపై చేస్తున్న భూకబ్జా ఆరోపణలను సాక్ష్యాదారాలతో నిరూపిస్తే వాళ్ళ ఇళ్లల్లో గులాంగా పని చేస్తానని, నిరూపించలేకపోతే వాళ్ళు మా ఇంట్లో గులాంగా పని చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు సవాల్ విసిరారు. నిజంగా తెలంగాణ పౌరుషం ఉంటే, ఒంట్లో చీము,నెత్తురు ఉంటే సవాల్ను స్వీక రించాలని డిమాండ్ చేశారు.హన్మకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణలతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.గత మూడు, నాలుగు రోజులుగా బిఆరఎస్పార్టీ దినపత్రికలో టీవీ ఛానల్లో వచ్చిన వార్త కథనాలు, సోషల్ మీడియాలో చేస్తున్న దుష్ప్రచారం,ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి, మాజీఎమ్మెల్యే తాటికొండ రాజయ్యలు చేసిన అటవీ భూముల ఆక్రమణ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ధర్మసాగర్ మండలందేవునూర్,ముప్పారం,నారాయణ గిరి గ్రామాలకు చెందిన రైతులు ఆశ్రయించి తమకు న్యాయం చేయాలని కోరారని తెలిపారు.. పట్టా భూములను అటవీ శాఖ ఆక్రమణపై రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ను కలిసి రెవెన్యూ, ఫారెస్ట్ శాఖలతో జాయింట్ సర్వే చేసి హద్దులు నిర్ధారించి రైతులకు న్యాయం చేయాలని కోరడం జరిగిందని అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, ఫారెస్ట్ శాఖ వారు జాయింట్ సర్వే నిర్వ హించారన్నారు. జాయింట్ సర్వే రిపోర్ట్లో 23మంది రైతులకు సంబందించిన 43.38 ఎకరాల భూమి పట్టా భూమి ఉందని తేలిందన్నారు..అటవీ శాఖ డ్రాఫ్ట్లో లేని ఈ భూమి పట్టా భూమి అని నిర్ధారించారని.ఈ 23మంది రైతులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పట్టా పాస్ బుక్లు, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణి ద్వారా జారీ చేసిన పట్టా పాస్ బుక్లు కూడా ఇచ్చారని, 2017 నుండి ఈ23 మంది రైతులకు రైతు బందు ద్వారా ఆర్థిక సహాయం కూడా అందు తున్నట్లు వెల్లడించారు.అటవీ శాఖ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రపోజల్ ప్రకారం 3 వేల 750 ఎకరాలు ఉండాల్సిన అటవీ భూమికి జాయింట్ సర్వే రిపోర్ట్ ప్రకారం 3 వేల 955 ఎకరాలు అటవీశాఖ అధీనంలోఉందన్నారు దీనిని బట్టి రైతుల పట్టాభూములను కూడా అటవీశాఖ అధినంలో పెట్టుకొని ఇవి కూడా అటవీ భూములే అని బుకాయిస్తోందన్నారు బిఎస్ఎన్ రైతులు వారి పట్టా భూములలో పంటలు వేసుకుంటే పంటలకు నష్టం కలిగించడమే కాకుండా హద్దులను చేరిపేస్తున్నారని, పట్టాదారులైన రైతుల పైన కేసులు పెడుతున్నట్లు తెలిపారు. న్యాయ పరంగా, చట్టపరంగా హక్కులు కలిగిన రైతుల పక్షాన నేను మాట్లాడుతున్నానని వాళ్ళ ప్రతినిధిగా రైతులకు న్యాయం చేయాలన్నదే ప్రయత్నమని తెలిపారు. 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒకగుంట భూమి కూడా కబ్జాకు పాల్పడలేదని ఈరోజు వరకు కూడా ఒక ఆరోపణ లేదని, ఒక పోలీస్ కేసు లేదని స్పష్టం చేశారు. రాజకీయంగా ఎదుర్కోలేని వారు చౌకబారు విమర్శలు చేస్తున్నారని సభ్యత, సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజయ్యలు ఇద్దరు అక్కడికి వెళ్లి ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు, రైతులు, ప్రజలతో కలిసి మీడియా ముందే వాస్త వాలను ప్రజలకు తెలియజేసిన సహక రించడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. . దేవునూర్ అటవీ భూములలో ఒక గుంట భూమి కబ్జాకు పాల్పడిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్తానని స్పష్టం చేశారు. పట్టాదారులైన రైతులకు న్యాయం చేయడంతో పాటు అటవీ భూములను కాపాడాల్సిన బాధ్యత నాపై ఉందని అన్నారు. అటవీ భూములను పరిరక్షించడానికి దేవునూరు గుట్టలను ఎకో టూరిజం హాబ్గా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలిపారు. త్వరలోనే కూడా ఆధ్వర్యంలో డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ సిద్ధం చేయాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు. పట్టా భూములు కలిగిన రైతులకు అన్యాయం జరగకుండా చూసు కోవడ%శీ%తో పాటు అటవీ భూమిని కాపాడుతానని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పారా ఒలింపిక్ స్వర్ణ పతక విజేత దీప్తి జీవాంజికి ఘనసన్మానం







**మహబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 8, నవభూమి ప్రతినిధి:** కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం 7 గంటలకు అంతర్జాతీయ పారా ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం విజేత, అర్జున అవార్డు గ్రహీత, తెలంగాణ ముద్దుబిడ్డ దీప్తి జీవాంజిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి నామిరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య సలహాదారు మైస శ్రీనివాస్ మాట్లాడుతూ, దిగువ మధ్యతరగతి కుటుంబానికి చెందిన దీప్తి జీవాంజి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ, అథ్లెటిక్స్‌లో పాఠశాల స్థాయిలోనే ప్రతిభ కనబరిచి, కోచ్ నాగపురి రమేష్ శిక్షణలో రాటుదేలుతూ జపాన్‌లో జరిగిన పారా ఒలింపిక్స్‌లో భారత్‌కు స్వర్ణ పతకం సాధించిందని తెలిపారు. క్రీడా రంగంలో చూపిన అసాధారణ ప్రతిభకు భారత ప్రభుత్వం అర్జున అవార్డు ప్రదానం చేసిందని గుర్తుచేశారు. ఇలాంటి గౌరవనీయమైన క్రీడాకారిణిని సన్మానించడం, అదీ మహబూబాబాద్ పట్టణంలో జరగడం కాళోజీ వాకర్స్ అసోసియేషన్‌కు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, గౌరవ సలహాదారులు మైస నాగయ్య, గూడూరు నాగేశ్వరరావు, దేవుడి మధుసూదన్ రెడ్డి, కుంజా రాంబాబు, మేడ వెంకటేశ్వర్లు, తోలెం వెంకటేశ్వర్లు, గోనే శ్యామ్ రావు, శ్యామల శ్రీనివాస్ రెడ్డి, వాసం నాగేశ్వరరావు, వేముల రవీందర్, సంద వెంకన్న, తోడేటి వెంకన్న, రాచకొండ ఉపేందర్, బుర్ర ప్రభాకర్, దేవ్ సింగ్, మోహన్ పాల్గొన్నారు.

# హెచ్‌సీయు విద్యార్థులపై కేసుల ఉపసంహరణ హర్షణీయం





**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 08** తెలంగాణ ప్రజల మీద ఉన్న అన్ని కేసులను వెంటనే ఉపసంహరించాలి. ఉద్యమ కారులను స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించాలి. హైదరాబాద్: జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో హెచ్ సీ యు విద్యార్థులపై నమోదైనా కేసుల ఉపసంహరణ హర్షణీయం అని,తెలంగాణ ఉద్యమ అకాంక్షల వేదిక నాయకులు పోలాస సోమయ్య మంగళవారం అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద పెట్టిన కేసులను ఉపసంహరించుకున్న రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ అకాంక్షల వేదిక నాయకులు పోలాస సోమయ్య మాట్లాడుతూ..1960 వ దశకం నుండి ఇప్పటి వరకు తెలంగాణ ప్రజల మీద గత ప్రభుత్వాలు అంటే వలసవాద చంద్రబాబు,అనేక భూటకపు కేసులను మోపాడని,తెలంగాణ ఫ్యూడల్ ప్రభువు కేసిఆర్ వలసవాదులు పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయకపోగా,ఇక్కడి ప్రజల మీద లక్షలాది అక్రమ కేసులు మోపి ప్రజలను రాచిరంపాన పెట్టి కుటుంబాలకు కుటుంబాలనే విధ్వంసం చేశాడని,ఈ ప్రకటనలో ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పడికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ప్రజల మీద ఉన్న అన్ని కేసులను రద్దు చేసి,పోరాడిన వారిని తెలంగాణ స్వాతంత్ర సమర యోధులుగా గుర్తించి,తగిన సహాయ సహకారాలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## దేశ భవిష్యత్తు,దేశ నిర్మాణం

# ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంది

- సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వర్తించేలా కృషి చేస్తా
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి






**కాటారం,ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి**ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని దేశ భవిష్యత్తును దేశ నిర్మాణం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉన్నదని విద్యతో మాత్రమే దేశం అభివృద్ధి చెందుతుందని వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ హెడ్మాస్టర్ గా సేవలందిస్తూ 26 సంవత్సరాలుగా ఉద్యోగ జీవితాన్ని పూర్తి చేసు కున్నటు వంటి పిఆర్టియు టీఎస్ రాష్ట్ర అసోసియేట్అధ్యక్షురాలు శ్రీమతి జన్నపురెడ్డి ఉమారాణి ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమం స్థానిక కాటారం ఉన్నత పాఠశాలలో ఘనంగా జరుగగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రసంగించారుఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు హటకారు సమ్మయ్య వ్యవహరించగా,సభ సమన్వయకర్తగా సతీష్, రాజు నాయక్ లు కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు. ఈ సన్మానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సోమవారం రోజున ఎమ్మెల్సీ గా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారి భూపాలపల్లి జిల్లాకు విచ్చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ.. అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పరమ పవిత్రమైనదని,ఈ వృత్తిలో ఉన్న గౌరవం మరే ఇతర వృత్తిలో లేదన్నారు. సుదీర్ఘకాలం 26 ఏళ్ల పాటు వివిధ పాఠశాలల్లో అంకితభావంతో పనిచేసే ఎందరో పేద విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఘనత ఉమారాణి మేడం కు దక్కుతుందని అన్నారు. ఎన్నో పదవులు స్వీకరించి రాష్ట్ర మహిళ అసోసియేట్ అధ్యక్షురాలుగా పనిచేస్తూ సంఘ అభ్యున్నతికి ఇదోదికంగా కృషి చేశారని ఉమారాణి సేవలను కొనియాడారు. ఉపాధ్యాయ అపరిష్కృత సమస్యల పరిష్కారానికి పిఆర్టియు సంఘం ముందంజలో ఉంటుందనిఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పిఆర్టియు ధ్యేయంమని అన్నారు. రాబోయే సంవత్సర కాలంలో ఉపాధ్యాయులకు ఇచ్చినటువంటి అన్ని హామీల ను నెరవేర్చేందుకు ప్రభుత్వంతో సానుకూలమైన ఉత్తర్వులు ఇప్పించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు. అతి త్వరలోనే ఉపాధ్యాయులందరికీ నగదు రహిత హెల్త్ కార్డు లను ఇప్పిస్తానని తెలియజేశారు. అంతేకాకుండా ప్రభుత్వం మేనిఫెస్టోలో రూపొందించిన విధంగా ఉపాధ్యాయ ఉద్యోగులందరికీ సిపిఎస్ ను రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని వర్తించేలా ఉత్తర్వులు ఇప్పిస్తానని తెలిపారు. అంతేకాకుండా అతి త్వరలోనే మిగిలిపోయిన స్పౌజ్ బదిలీల ఆర్డర్లను ఇప్పించడం తో పాటు ఆగి పోయిన మ్యూచువల్ ఆర్డర్లను కూడా త్వరలోనే ముఖ్య మంత్రితో మాట్లాడి ఉత్తర్వులు ఇప్పిస్తానని తెలియజేశారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు శక్తివంచన లేకుండా పనిచేస్తూ వృత్తి నిబద్ధతతో పనిచేస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కు మంచి విద్యాబోధన చేస్తూ ప్రభుత్వ పాఠశాల ల్లో విద్యార్థులు చేరడానికి తల్లిదండ్రులలో నమ్మకాన్ని విశ్వాసాన్ని కలిగించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం సన్మాన గ్రహీత ఉమారాణి కి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో మరో ముఖ్య అతిథి పిఆర్టియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రేగురి సుభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉమారాణి ఒకటిన్నర సంవత్సరాల కాలంలోనే కాటారం ఉన్నతపాఠశాల లోని విద్యార్థులను 100 శాతం హాజరు నమోదు చేయించి జిల్లాలోనే ఒక మంచి పాఠశాలగా కాటారం పాఠశాలను తీర్చిదిద్దడంలో సఫలీకృతం అయ్యారని,ఈ సందర్భంగా ఉమారాణి మేడం సేవలను జిల్లాలోని ప్రతి ఉపాధ్యాయుడు ఆదర్శంగా తీసుకొని వారి పాఠశాలను కూడా ఇదే స్ఫూర్తితో నడిపించాలని పిలుపునిచ్చారు. పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి జీవితంలో ఉద్యోగ విరమణ అనేది సహజమని,ప్రతి ఉద్యోగి 61 ఏళ్లకు ఉద్యోగ విరమణ ఉద్యోగ పరంగా మాత్రమే విరమణ కానీ వృత్తి పరంగా మాత్రం వందేళ్లు తనకు అందుబాటులో ఉన్న విద్యార్థుల కు భావితరాలకు ఇదే స్ఫూర్తితో వారిని విద్యా వంతులు చేయడంలో తన వంతు సేవలు అందించాలని కోరారు. అనంతరం పిఆర్టియు జిల్లా శాఖచే ఉమారాణికి శాలువా పూలమాలతో సన్మానం చేసి జ్ఞాపకను బహుకరించారు. మరొక ముఖ్య అతిథి జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ మాట్లాడుతూ పాఠశాలలో పనిచేసే ప్రతి ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయంగా నిలుస్తూ కనీసం సెలవులు కూడా తీసుకోకుండా సంవత్సరన్నర కాలంగా పని చేశారని వారు ఉద్యోగ విరమణ చేయడం భర్తీ చేయలేని లోటు అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్య క్రమంలో కాటారం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవీందర్,తిరుపతి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా వరంగల్ పిఆర్టియు జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి,మాజీ అధ్యక్షులు ఉమామహేశ్వర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా గెజిటెడ్ హెడ్మాస్టర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ బాబు,జిల్లా విద్యా శాఖ కార్యాలయ అధికారులు కాయిత లక్ష్మణ్ ,దుప్పటి రాజగోపాల్ ,సామల రమేష్ ,కిషన్ రెడ్డి లతోపాటు , కాటారం మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి,గెజిటెడ్ హెడ్మాస్టర్లు పింగిలి విజయపాల్ రెడ్డి,అశోక్ కుమార్, సతీష్ కుమార్ అఫ్రోజు,శాంత కుమారి,అన్నపూర్ణ, శైలజ లతో పాటు కాటారం మండలంలోని సోదర సంఘాల మండల ,జిల్లా బాధ్యులతో పాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వివిధ పిఆర్టియు మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు కాటారం మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని సన్మానోత్సవ కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

# అంగన్వాడీ సెంటర్‌లలో పోషణ వారోత్సవాలు

**కాటారం,ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో మంగళవారం నుండి పోషణ పక్వాడలో కార్యక్రమంలో భాగంగా పిల్లలకు,గర్భిణీ మహిళ లకు,బాలింతలకు పలు కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నారు. గర్భవతుల యొక్క బరువు, మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతను,2 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలలో పెరుగుదల పర్యవేక్షణ,గర్భిణీ స్త్రీ తీసు కోవాల్సిన జాగ్రత్తలు,ఆహారపు అలవాట్లు కుటుంబ సభ్యులతో చర్చించి భర్తకు అవగాహన కల్పించారు. 2 సంవత్సరం ల లోపు పిల్లలకు 80 శాతం మెదడు అభివృద్ధి జరుగుతుందని,ఆ వయసులో పిల్లలకు ఏది నేర్పించిన త్వరగా వస్తుందని తల్లిదండ్రులకు సూచించారు. గంగారం సెక్టర్ లోని అల్లీపూర్ అంగన్ వాడి కేంద్రంలో ముస్కుల శ్రీలత రెడ్డి,కాటారం పంచాయతీ పరిధి లోని ప్రతాపగిరి, నస్తూరుపల్లి,మేడిపల్లి, బయ్యారం-2,చిద్నేపెల్లి,గుమ్మల్లపెల్లి-1,గుమ్మల్లపల్లి-2, పోతులవాయి,సుందర్రాజుపేట-1అంగన్వాడి సెంటర్లలో పోషణ పక్వాడ



వారోత్సవాలు నిర్వహించారు.

## మైనార్టీ వెల్ఫేర్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకంపై సమీక్ష



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 8** జిల్లా మైనార్టీ వెల్ఫేర్ కార్యాలయంలో ఇంచార్జీ మైనార్టీ వెల్ఫేర్ అధికారి విక్రమ్ ఆధ్వర్యంలో రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన అన్నిపార్టీల మైనార్టీ క్రిస్టియన్ మైనార్టీ నాయకులు మజీద్ అధ్యక్షులు సోషల్ వర్కర్స్తో కలసి మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు మైనార్టీ వెల్ఫేర్ అధికారి మాట్లాడుతూ పేద ముస్లిం క్రిస్టియన్ మైనార్టీలు ఇట్టి పథకాన్ని సద్వినియం చేసుకోవాలని ముస్లిం మైనార్టీలకు జిల్లాకు 12 కోట్లు 47లక్షలు క్రిస్టియన్ మైనార్టీకి18 లక్షలు 76 వేల రూపాయలను మంజూరు అయినట్టు వారు తెలిపారు త్వరలో పూర్తి విధి విధానాలను తెలుపుతామన్నారు చివరితేదీ ఈనెల14 వరకు ఉందని ఆన్లైన్ ఆఫ్ లైన్ ద్వారా గాని దరఖాస్తు చేసుకోగలరన్నారు. దరఖాస్తు ఫారాలు వెబ్సైట్లో మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసులో గాని తీసుకోగలరని ఏమైనా సందేహాలు ఉంటే కలెక్టర్ ఆఫీస్ నందు మైనార్టీ వెల్ఫేర్ కార్యాలయం రెండవఅంతస్తులోసంప్రదించ గలరని తెలియజేశారు ఈకార్యక్రమంలో జిల్లా ముస్లిం డెవలప్మెంట్ అధ్యక్షులు మహమ్మద్ జమాల్ షరీఫ్ న్యాయవాది సయ్యద్ జహంగీర్,అర్షాధ్, రెహమాన్ ఎండీ.సలీం,ఎండీ. కలిమ్ ,మునిర్ హం సాత్ ఫౌండేషన్ అధ్యక్షులు మహమ్మద్ యాకుబ్ పాషా, ఎండీ బుర్హాన్,సిరాజ్, అబిద్, ఫైశాల్, రాజ్ కుమార్,ఇక్బాల్, ఇస్మాయిల్, ఆలీమ్, ఇమ్రాన్, పాల్గొన్నారు

## ఘనంగా స్వయం పాలన దినోత్సవం



**మహా ముత్తారం ఏప్రిల్ 8 నవభూమి:** మహాముత్తారం మండలం కొత్త ముత్తారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ పాఠాలు నేర్పే గురువుల అనుభూతిని, నేర్పరితనాన్ని పొందారు. విద్యార్థులు విద్యను అభ్యసించడం ఎలాగో ఉపాధ్యాయులు విద్యాబోధన చేయడానికి ఎలా కష్టపడుతున్నారనే విషయాన్ని స్వయంగా తెలుసుకున్నారు. పాఠశాల హెచ్ఎం డి. సంపత్ మాట్లాడుతూ.. ఈ సందర్భంగా విద్యార్థులు పుస్తక జ్ఞానాన్ని తెలుసుకోవడం, సమయపాలన పాటించడం, గురువులను గౌరవించడం, సమాజ విలువలు పాటించడం వంటి విషయాలను విద్యార్థులు తెలుసుకున్నారని హెచ్ఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని బి. మమత, అంగన్వాడి టీచర్ భానుమతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమం ప్రారంభం

**మహాముత్తారం ఏప్రిల్ 8 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల హెచ్ఎం చేరి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గ్రామంలో తిరుగుతూ బడి బయట ఉండే పిల్లల్ని బడిలోకి చేర్చాలని తల్లిదండ్రులకు విన్నవించారు. విద్యతోనే వివేకం కలుగుతుందన్నారు. విద్యార్థులు బడి మానేసి బయట తిరుగుతే సమాజ జ్ఞానాన్ని కోల్పోతారన్నారు. గ్రామ ప్రజలు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించి సహకరించాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చేరి ప్రభాకర్, ఉపాధ్యాయులు అనిల్, కవిత, అపర్ణ, శారథ తదితరులు పాల్గొన్నారు.



### ఇది చేతల సర్కార్ కాదు, మాటల సర్కార్.. కాంగ్రెస్‌పై

# హరిప్రియ నాయక్ ఫైర్



**బయ్యారం నవభూమి:** రాష్ట్రంలోని కాంగ్రెస్ చేతల సర్కారు కాదు.. కేవలం మాటల సర్కారే అని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. బయ్యారం మండలంలోని నామలపాడు పైలట్ గ్రామపంచాయతీని మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నామలపాడు పంచాయతీని పైలెట్ ప్రాజెక్టు కింద గుర్తించిన ప్రభుత్వం జనవరి 26వ తేదీన మంజూరు పత్రాలు అందజేసి చేతులు దులుపుకుందని విమర్శించారు.పంచాయతీ పరిధిలోని ధర్మపురం, నామాలపాడు, రాయకుంట గ్రామాల పరిధిలో 115 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా గుర్తించి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య మంజూరు పత్రాలు అందజేశారని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు మాయ మాటలు చెప్పి అధికారులు ఇచ్చిన మంజూరు పత్రాలని వెనక్కి తీసుకొని, ప్రస్తుతం జిపి పరిధిలో 26 మంది లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని ఆరోపించారు. గణతంత్ర దినోత్సవం రోజున అందజేసిన మంజూరు పత్రాలు వెనక్కి తీసుకోవడం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమేనని విమర్శించారు.అంతేకాకుండా ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ వంటివి కూడా సరిగ్గా లేవని, అర్హులకు అందలేదని అన్నారు. పైలెట్ గ్రామాల్లో అర్హులకు నూరు శాతం పథకాలు అందిస్తామని గొప్పలు చెప్పి అట్టహాసంగా కార్యక్రమాలు ప్రారంభించిన సర్కార్.. ఆచరణలో మాత్రం కొందరికే అమలు చేస్తున్నారని మండిపడ్డారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు. మంజూరు పత్రాలు అందజేసిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే అర్హులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాత గణేష్, నాయకులు సత్యనారాయణ, ఐలయ్య తదితరులు ఉన్నారు.

### అబద్ధాలు.. వైఫల్యాలు.. మోసాలు

# ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన

**ఎల్కతుర్తి, నవభూమి:** అబద్ధాలు, వైఫల్యాలు, మోసాలు.. ఇదే 16 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అని శాసనమండలి ప్రతిపక్షనేత, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ఎద్దేవా చేశారు. ఆది నుంచి ఇప్పటి వరకు తెలంగాణ ప్రజల పాలిట ఆ పార్టీ భూత, పిశాచంలా తయారైందని ఆయన మం డిపడ్డారు. ఈ నెల 27న ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రజతోత్సవ మహాసభ ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్యేలు వొడితెల సతీశ్‌కుమార్, నన్నపునేని నరేందర్‌తో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మధుసూదనాచారి మాట్లాడు తూ ఈ మహాసభ చరిత్రాత్మకమన్నారు.హామీల అమలు కోసం ప్రభుత్వం మెడలు వంచేందుకే సభ నిర్వహిస్తున్నామన్నారు. గడిచిన 25 ఏండ్లల్లో తెలంగాణ ఆత్మగౌరవం, ప్రయోజనాల విషయంలో రాజీలేని పోరాటం చేసిన ఏకైక పార్టీ బీఆర్ఎస్, అధినేత కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ అంటే తెలంగాణకు ద్రోహం చేసేందుకు పుట్టిన పార్టీ అని ఎద్దేవా చేశారు. దేశానికి 1947లో స్వాతంత్ర్యం వచ్చిందని, దీని అర్థం, పరమార్థం అందరూ ఆత్మగౌరవంతో బతకడ మేనన్నారు. అయితే తెలంగాణ విషయంలో మా త్రం అది కొనసాగలేదని, 1956లో ఆంధ్రాతో కలిపే సమయంలో నీళు ్లు, నిధులు, ఆత్మగౌరవం కోల్పోతామని చెప్పినా వినలేదన్నారు.మన హక్కుల కోసం పోరాడే సమయంలో ఎన్నో ఆత్మహత్యలు, అవమానాలు పడినా, వనరులు దోపిడీకి గురవుతున్నా కాంగ్రెస్ పార్టీ చలించలేదని ఆరోపించారు. తెలంగాణ ప్రజల బతుకులు, వనరుల దోపిడీలు చూసి చలించిన కేసీఆర్ 2001లో బీఆర్ఎస్‌ను స్థాపించి, అనేక పోరాటాల తర్వాత రాష్ట్రాన్ని సాధించుకున్నామని చెప్పారు. రాష్ట్రం వస్తే నీళ్లు, నిధులు, కరెంటు రాదని, పాలన చేతకాదని అవహేళన చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. అటువంటి సమయంలో పాలనా పగ్గాలు చేపట్టిన కేసీఆర్ రెండేళ్లలోనే దేశం మొత్తం రాష్ట్రంవైపు చూసేలా చేశారని పేర్కొన్నారు.ఇటీవల శాసనమండలిలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను రాష్ట్రంలో 90 లక్షల పేద మహిళలకు రూ. 2500 చొప్పున ఇవ్వలేదని, ప్రస్తుతం ప్రతి మహిళకు రూ.40 వేలు ఈ ప్రభుత్వం బాకీ ఉన్నదని ప్రశ్నించినట్లు గుర్తు చేశారు. వందేళ్ల పరిపాలన అనుభవం ఉన్న పార్టీ తమదని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు అప్పుఅప్పు అంటూ చేతులు చాస్తున్నదని విమర్శించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.4.17 లక్షల కోట్ల అప్పు చేస్తే, కాంగ్రెస్ కేవలం 16 నెలల్లోనే కోటి 60 లక్షల అప్పు చేసిందన్నారు. కేసీఆర్ చేసిన ప్రతి అప్పు సంపద సృష్టించడానికే ఖర్చు చేశారని, కరెంటు సమస్య పరిష్కారం, తాగునీరు, కాళేశ్వరం ప్రాజెక్టు,



విద్యాలయాలు, మెడికల్ కాలేజీలు, జిల్లా ల ఏర్పాటు, యాదాద్రి, సెక్రటేరియేట్, రోడ్లు, ఇలా చెప్పుకుంటే పోతే వందలాది అభివృద్ధి పనులు చేశారన్నారు.కానీ కాంగ్రెస్ తెచ్చిన అప్పులు పర్సంటేజీలు, ఢిల్లీ పంపకాలకేనని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడ చూసినా 6 గ్యారెంటీల అమలు లేదని ప్రజలు గగ్గోలు పెడుతున్నారన్నారు. హైడ్రా విధ్వంసం, మొన్న లగచర్ల, నిన్న హెచ్‌సీయూ లాంటి పాలనా వైఫల్యాలు కనపడుతున్నాయన్నా రు. కేసీఆర్ ఏదైనా పథకం మొదలుపెడితే మేథోమథనం చేసి అమలు చేసేవారన్నారు. ప్రస్తుతం తెలంగాణ అథఃపాతాళంలోకి నెట్టబడుతున్నదని, నాటి ఉద్యమ వాడీ వేడి కాంగ్రెస్ ప్రభుత్వానికి తాకేలా చూడాలన్నారు.ఇప్పటికే 16 నెలలు ముగిశాయని, రానున్న 12 నెలలకు కూడా బడ్జెట్ ఆమోదం పొందిందన్నారు. కాంగ్రెస్‌కు ప్రజలిచ్చిన సమయం 60 నెలలని, ఇందులో 28 నెలలు పోను మిగిలింది 32 మాసాలు మాత్రమేనన్నారు. 28 నెలల కాలానికి వారిచ్చిన హామీలకు కేటాయింపులు చూస్తే 40–50 శాతం కూడా లేవన్నారు. దీనిని బట్టి చూస్తే తెలంగాణకు ద్రోహం చేయాలనేదే కాంగ్రెస్ ఉద్దేశమ ని మండిపడ్డారు. ఈ విషయాలన్ని ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత రాష్ట్ర సాధకుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్‌కు ఉండడంతోనే బ్రహ్మాండమైన బహిరంగ పెట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు.తెలంగా ణ అంటే అభివృద్ధి, దేశానికి దిక్సూచి అని, ఆ స్థితిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అందువల్ల రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు లక్షలాదిగా తరలివచ్చి చైత్యాన్ని చూపాలని సిరికొండ పిలుపునిచ్చారు.

### జిల్లా అధికారుల సమన్వయంతో ఒంటిమిట్ట

# శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

◆ ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలు సభవేధికను పరిశీలించిన డిఐజి కొయ్య ప్రవీణ్ ◆ భక్తులకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు ◆ సీతారాముల కళ్యాణానికి పటిష్ట బందోబస్తు, పార్కింగ్



**కాశినాయన ఏప్రిల్ 0 8 ( నవభూమి ) :**ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకుకడప జిల్లా యంత్రాంగం, టిటిడి సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి ఈవో జె. శ్యామలరావు వెల్లడించారు. ఒంటిమిట్ట ఆలయ ప్రాంగణంలోని పరిపాలన భవనం సమావేశ మందిరంలో మంగళవారం ఈవో, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, టిటిడి జేఈవో వీరబ్రహ్మం తో కలిసి మంగళవారం కళ్యాణ వేదిక వద్ద సభ వేదికను డి ఐ జి " కొయ్య ప్రవీణ్ " పరిశీలించారు. తదనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ, శ్రీ సీతారాముల కళ్యాణానికి టిటిడి చేపట్టిన ఏర్పాట్లను వివరించారు. వివరాలు ఇలా ఉన్నాయి.: ముఖ్యమంత్రివర్యులు పట్టువస్త్రాలు సమర్పణ: శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా ఏప్రిల్ 11న సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. కళ్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఉన్న గ్యాలరీలలో భక్తులు సౌకర్యవంతంగా కూర్చుని వీక్షించేందుకు ఏర్పాటు చేశాం. ప్రతి గ్యాలరీలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారామెడికల్, టిటిడి ఉద్యోగులు, పోలీసు, శ్రీవారి సేవకులు ఉండేలా చర్యలు చేపట్టాం.కళ్యాణ వేదిక ప్రవేశ ప్రారంభంలో తలంబ్రాలు పంపిణీ కోసం తొలిసారిగా ప్రత్యేకంగా 28 క్యూయేస్క్ లు (కౌంటర్లు) ఏర్పాటు చేశాం.కళ్యాణోత్సవానికి విచ్చేసే ప్రతి భక్తుడికి ముత్యాల తలంబ్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, కంకణం, అన్నప్రసాదాలు అందించేలా పటిష్ట ఏర్పాట్లు చేపట్టాం ఆలయ ప్రాంగణంలో నడిచే భక్తులకు ఎండ వేడి ఉపసమనం కొరకు ఆలయ నాలుగు మాడ వీధులలో వైట్ పెయింట్ వేశాం. ఆలయ సమీపంలో 3 వేల మంది భక్తులు వేచి ఉండేందుకు, క్యూ లైన్లలో వెళ్ళేందుకు జర్మన్ షెడ్డు ఏర్పాటు చేశాం.శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో ఉండే భక్తులతో పాటు, కళ్యాణం వీక్షించేందుకు వచ్చిన భక్తులందరూ శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని వీక్షించేలా ఈ ఏడాది భక్తుల సౌలభ్యం కొరకు అత్యాధునిక టెక్నాలజీతో 21 ఎల్ ఈడీ స్క్రీన్ లు ఏర్పాటు. ఆలయం , కళ్యాణ వేదిక, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ కాంతులతో 38 వివిధ దేవతామూర్తుల ప్రతిమలు, భక్తులు సులువుగా గుర్తించేదెలా సూచిక బోర్డులు ఏర్పాటు చేశాం.: నిఘా మరియు భద్రత: టిటిడి విజిలెన్స్ విభాగం నుండి 350 మంది, జిల్లా పోలీస్ యంత్రాంగం నుండి 2500 మంది భద్రతా సిబ్బందితో పటిష్ట భద్రత.– అదేవిధంగా 130 సిసి కెమెరాలు, 20 డ్రోన్ లు ఏర్పాటు. 4 ఫైర్ ఇంజన్లు, ఒక అత్యవసర వాహనాలతో పాటు అత్యవసర సేవలందించేందుకు ఫైర్, డిజాస్టర్ మేనేజ్మెంట్ టీంల ఏర్పాటు సాలాబాద్ జంక్షన్ నుండి సాయినగర్ వరకు దాదాపు 21 కి.మీ మేర లైటింగ్, సూచిక బోర్డులు, మొబైల్ పెట్రోలింగ్, పర్యవేక్షణ టీంలు ఏర్పాటు: అన్నప్రసాదాలు శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఉదయం నుండి రాత్రి వరకు ఆలయ ప్రాంగణంలో, కళ్యాణ వేదిక వద్ద అన్నప్రసాద వితరణ జరుగుతోంది. కళ్యాణాని వీక్షించేందుకు గ్యాలరీలలో వేచి ఉండే భక్తులకు సాయంత్రం నుండి లెమన్ రైస్, చక్కర పొంగలి, బిస్కెట్ ప్యాకెట్, కారాసు అందిస్తాం.బ్రహ్మోత్సవాలకు దాదాపు 3 లక్షల తాగునీరు బాటిల్స్, వాటర్ టబ్బుల ద్వారా నీటి సరఫర, మజ్జిగ ప్యాకెట్లు అందిస్తాం.ఆర్టిసి ద్వారా కడప నుండి ఒంటిమిట్ట వరకు 85 బస్సులతో 425 ట్రిప్పులు, రాజంపేట నుండి ఒంటిమిట్ట వరకు 40 బస్సులతో మొత్తం 625 ట్రిప్పుల ద్వారా భక్తులకు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాం. ట్రాఫిక్ డైవర్షన్ ప్రాంతాల నుండి కల్యాణ వేదిక వరకు 20 బస్సులు ఏర్పాటు చేశాం.పుష్పాలంకరణలు కళ్యాణ వేదిక, ఆలయం, పరిసర ప్రాంతాల్లో 12 టన్నుల సాంప్రదాయ పుష్పాలు, లక్ష కట్ ఫ్లవర్స్ తో పుష్పాలంకరణలు చేసేందుకు చర్యలు తీసుకున్నాం.మొదటిసారి ఆలయ ప్రాంగణంలో కళాకృతులుతో సంక్షిప్త రామాయణాన్ని ఏర్పాటు చేశాం.సాంస్కృతిక కార్యక్రమాలు:శ్రీ సీతా రాముల కళ్యాణంలో గోవిందనామ సరళిలో శ్రీ రామనామ భజనామృతం.హెచ్ డిపీపీ – (18), దాస సాహిత్య ప్రాజెక్టు – (4,) అన్నమాచార్య ప్రాజెక్టు– (8) ఆధ్వర్యంలో మొత్తం 30 కళాబృందాలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 13 వైద్య శిబిరాలు, 250 మంది పారామెడికల్ సిబ్బంది, 35 మంది వైద్య నిపుణులు, 8 అంబులెన్స్ లు, అగ్నిమాపక సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. కళ్యాణ వేదిక ఆలయ పరిసరాలలో 250 మరుగుదొడ్లు, టిటిడి జిల్లా యంత్రాంగం సమన్వయంతో 3,268 మంది పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహిస్తారు.డిప్యూటేషన్ సిబ్బంది – శ్రీవారి 500



మంది టీటీడీ డిప్యూటేషన్ ఉద్యోగులు, 2500 మంది శ్రీవారి సేవకులు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందిస్తారు. ఈ ఏడాది సీతారాముల కల్యాణోత్సవంలో విధులు నిర్వహించే సిబ్బందికి నాలుగు సార్లు తిరుపతి శ్వేత భవనంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తుల వీక్షించేందుకు వీలుగా హెచ్డి క్యాలిటీతో ప్రత్యక్ష ప్రసారం అందిస్తాం. కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా శ్రీ సీతారాముల కల్యాణానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా భద్రత, పార్కింగ్, అన్నప్రసాదాల పంపిణీ, తాత్కాలిక మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రథమ చికిత్స కేంద్రాలు, ఆర్టీసీ బస్సులు, హెల్ప్ డెస్క్ లు, సైన్ బోర్డులు, పారిశుధ్యం, పబ్లిక్ అడ్రస్ సిస్టం తదితర విభాగాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, టీటీడీ విజిలెన్స్ సిబ్బంది, జిల్లా పోలీసు యంత్రాంగం కలిసి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తారన్నారు. అవసరమైన అన్ని ప్రాంతాలలో సిసి కెమరాలు, కంట్రోల్ రూం ఏర్పాటు తదితర అంశాలపై అధికారులకు సూచనలు ఇచ్చారు.అంతకుముందు కల్యాణ వేదిక ప్రాంగణాన్ని జిల్లా అధికారులు, టిటిడి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సమావేశంలో సీఎం ప్రోగ్రాం సమన్వయకర్త శ్రీ పెందుర్తి వెంకటేష్, పలువురు జిల్లా అధికారులు, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ బిజెపిల మతోన్మాద విధానాలను ఎండ కట్టాలి

## ■ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ప్రదర్శన ధర్నా

**సత్తుపల్లి, నవభూమి, ఏప్రిల్ 8 :** ఆర్ఎస్ఎస్, బిజెపిల మతోన్మాద, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు గంటా శ్రీను, అమర్లపూడి శరత్ మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాసేందుకు

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలన్నారు. దేశంలో కార్మిక వర్గానికి భద్రత కరువైందన్నారు. భద్రత కోసం,మంచి వేతనం కోసం, ట్రేడ్ యూనియన్ హక్కుల కోసం ఉద్యమిస్తుంటే నల్ల చట్టాలతో అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మరోవైపు రైతులు కనీస మద్దతు ధర కోసం చట్టపరమైన హామీ కోసం పోరాడుతుంటే అణచివేస్తున్నారు. రైతులు అప్పులు ఊబి నుంచి బయటపడేందుకు రుణాల రద్దు కోరుతుంటే కేంద్రం నుంచి కనీస స్పందన కరువైందన్నారు. ఈ పరిస్థితులలో ఆర్ఎస్ఎస్ బిజెపి, వి హెచ్ పి , బజరంగ్ దళ్ తదితర పరివారం 1773లో చనిపోయిన ఔరంగ జేబు సమాధి గొడవలు సృష్టిస్తోందన్నారు.అమాయక హిందూ ప్రజలను రెచ్చగొట్టి,ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. మహారాష్ట్ర ప్రజల సమస్యలైన రైతుల ఆత్మహత్యలు ఆర్థిక ఇబ్బందులు పక్కదారి పట్టించేందుకు ఈ చర్యలు చేపడుతున్నార న్నారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ఆహార పదార్థాల తరల పెరుగుదల వంటి అనేక ఇతర సమస్యల నుండి దృష్టిని మళ్లించడానికి ఔరంగజేబ్ సమాధిని కూల్చివేయాలని నినాదాన్ని ఇచ్చిందన్నారు. బాబ్రీ మసీదు వద్ద చేపట్టినట్లే హిందువులు ఈ సమాధి వద్ద కరసేవ చేస్తారన్నారు.ఈ మత విద్వేష, మత విభజన వ్యవహారం ప్రతి అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఒక ఆయుధంగా వాడుతున్నారన్నారు. ఆర్ఎస్ఎస్,బిజెపిలు సమాజాన్ని అత్యంత విషపూరితం చేస్తూన్నాయన్నారు. హిందువుల ఓట్లు దండుకొని,ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. ఫాసిస్ట్ విధానాలతో భారతదేశంలోని ప్రతి మూలలో ఔరంగజేబు సమాధి పేరుతో మసీదు కింద మందిర్ ఉందనో అలజడలు సృష్టించేందుకు ఆర్ఎస్ఎస్ నాయకత్వంలో బిజెపి పని చేస్తోందన్నారు. హోలీ పండుగ సందర్భంగా చాలా చోట్ల తమ మత ఎజెండా అమలు చేస్తుందని ఆయన విమర్శించారు . నాలుగు కార్మిక లేబర్ కోడ్ లు, వ్యవసాయ మార్కెటింగ్ బిల్లు, కొత్త విద్యా విధానాలకు వ్యతిరేకంగా బహుళ సమైక్యవాదం, లౌకికవాదం, ప్రజాస్వామ్య రక్షణ కోసం, నవ్య ఉదారవాద ఆర్థిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. కార్మిక వర్గం, రైతులు, విద్యార్థులు, యువత, మహిళలు, మేధావులు, ఆదివాసీలు, దళితులు, మత, భాష, మైనారిటీలు అందరికీ హిందూత్వ ఫాసిస్ట్ శక్తులచే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఈ వర్గాలన్నీ అణిచివేతకు, దోపిడీ గురవుతున్నాయ న్నారు.ఈ వర్గాల ప్రజానీకం,మిలిటెంట్ గా బహిరంగంగా శక్తివంతంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొరస వెంకటేష్ , దుంప రాఘవులు, సున్నం కృష్ణ, సున్నం రాజారావు,కందిమల్ల నాగప్రసాద్, ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకట నరసమ్మ, జే పరిమళ నాయకులు దేవి నెక్కొండలి అలివేలు, భద్రమ్మ, ఆదం సాహెబ్, సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

